

## వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణం ఆదివారం కనుల పండువగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, అర్చకులు తులసీ వెంకటరమణా చార్యులు ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, మేళ తాళాలు, భాజా భజంత్రీలు, వేదపండితుల మంత్రోచ్ఛరణ ల నడుమ స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో సుమారు 16 జంటలు పాల్గొన్నాయి. కల్యాణంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి రవీవంద్రారెడ్డి, క్లర్క్ సంద్ర సుధాకర్ , భక్తులు పాల్గొన్నారు. *– నేరేడ్‌మెట్, అక్టోబర్ 8*



## నేడు బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం

మల్కాజిగిరి, అక్టోబర్ 8: మల్కాజిగిరి సర్కిల్ , ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డెన్‌లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పార్టీ సీనియర్ నాయకుడు బద్దం పరశురాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జరిగే సమావేశంలో పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి, పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్‌లు పాల్గొంటా రని తెలిపారు.

## పార్టీకోసం పనిచేసినవారిని గుర్తించాలి..



సమావేశంలో మాట్లాడుతున్న సాయికుమార్

నేరేడ్‌మెట్, అక్టోబర్ 8: పార్టీ ఆవిర్భావం నుంచి తెలంగాణ రాష్ట్రం కోసం నిర్వహించిన ఉద్యమాల్లో కీలకంగా పోరాడిన వారికి తగిన స్థానం కల్పించాలని నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోతె సాయికుమార్ కోరారు. ఆదివారం యాప్రాల్‌లోని తన నివాసంలో సీనియర్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. అధిష్టానం నిర్ణయం మేరకు పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటూ వస్తున్నామన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తు న్న ఉద్యమ నాయకులను అధిష్టానం గుర్తించి తగిన నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు.



**ఆనందంలో పర్యాటకులు:** ఆహ్లాదంగా ఆకట్టుకుంటున్న బంతిపూలు.. బంతిపూల వనం నుంచి చూస్తుంటే అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం అందరిని ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రదేశంలో ఎంతోమంది పర్యాటకులు వచ్చి సెల్ఫీలు దిగుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. – ఖైరతాబాద్, అక్టోబర్ 8

## సమస్యల పరిష్కారానికి కృషి

**బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజిగిరి, అక్టోబర్ 8: ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం వెంకటాపురం డివిజన్, భూదేవినగర్, పద్మావతికాలనీ, వెంకటేశ్వరనగర్ కాలనీ, రామచంద్రయ్య కాలనీ, హనుమాన్‌నగర్, చిత్తారయ్య కాలనీ, టెలికాం కాలనీ, తిరుమల సిటీ కాలనీ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. మారుతున్న రాజకీయ సమీకరణలలో మీరందరు బీఆర్ఎస్ పార్టీతోనే ఉండటం హర్షణీయమని అన్నారు. ఎవరికి భయపడాల్సిన అవసరంలేదని, అన్ని వేళల అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితా కిశోర్, అనిల్‌కిశోర్, మోసిన్, ప్రభాకర్, జామ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి , సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

గౌతంనగర్, అక్టోబర్ 8 : మౌలాలిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. పార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అమీనొద్దీన్, మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్తయ్య, ఎం.భాగ్యనందరావు, సంతోష్‌నాయుడు, ఆదినారాయణ, సంతోష్, ఏఎంసీ బోయిన్‌పల్లి డైరెక్టర్ షేక్ నయీం తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతాం..

మల్కాజిగిరి, అక్టోబర్ 8: కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం సంపత్ చిట్టారి కాలనీలో అధికారులతో కలసి ఆమె పాదయాత్రచేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మా ట్లాడుతూ.. సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతామని అన్నా రు. ఈ కార్యక్రమంలో మల్లేశ్‌గౌడ్, ప్రేమ్, రాపర్తి, వీఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్మల అంబయ్య సిద్ధాంతి పురస్కారం



రామంతాపూర్,అక్టోబర్ 8 : ప్రముఖ సంస్కృత పండితురాలు డాక్టర్ సంస్కృత అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కె. వరలక్ష్మి కి ప్రముఖ గుడి మహేశ్వర సిద్ధాంతి ,వాస్తు శాస్త్ర సుప్రసిద్ధులు ముదిగొండ వీరభద్ర మల్లికార్జున్ రావులకు నిర్మల అంబయ్య సిద్దాంతి స్మారక పురస్కారాలను ఓయు లో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఘనంగా శాలువాతో సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు. నిర్మల అంబయ్య సిద్దాంతి పేరున పురస్కారాలను అందజేయడం సంతోషంగా భావిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా సిద్దాంతి గారి జీవిత చరిత్రపై సెమినార్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓయు సంస్కృత విభాగం ప్రతినిధి విద్యానందార్య, నిర్మల నీలకంఠ శాస్త్రి, రాజవీరేశ్వరశర్మ, డాక్టర్ నిర్మల సిద్దరామేశ్వరశర్మ, అంబికానాథశర్మ,సర్దార్ వల్లబాయ్ పటేల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ముదిగొండ అమర్‌నాథశర్మ,డాక్టర్ బీఆర్ అంబెద్కర్ కళాశాల పిన్సిపల్ డాక్టర్ భవాని,తదితరులు పాల్గొన్నారు.







**కళా ఉత్సవం:** ఆర్ట్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలో కళాకారులు ఏర్పాటు చేసిన అపురూప చిత్రాలను చూస్తూ కొనుగోలు చేస్తూ సందడి చేస్తున్నారు. –ఖైరతాబాద్, అక్టోబర్ 8